నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం ఫిబ్రవరి 15, 2024 www.navatelangana.com

క్రికెట్ టోర్నీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ప్రారంభించారు. బాలరాజ్ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీ లను ఆయన ప్రారంభించి మాట్లా డుతూ యువకులకు, విద్యార్థులకు క్రీడ లు ఎంతో ముఖ్యమని తెలిపారు. దేహ దారుఢ్యం బలంగా ఉండాలంటే ప్రతి ఒక్క రూ క్రీడలు ఆడా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం సురేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం



బాలానగర్ : మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా శరత్ చంద్రబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన యు కృష్ణారావు ఆసిఫాబాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల ఎంపీడీవో గ పనిచేసిన శరత్ చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి. దత్తాత్రేయ గుండె డు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. లింగారం నరసింహారెడ్డి .బద్రు నాయక్ ఉన్నారు అనంతరం పలువురు సన్మానించినట్లు తెలిసింది. పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.



వేరుశనగకు మద్దతు ధర చెల్లించాలి

- మార్కెట్ యార్డు సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

మహబూబ్ నగర్ : రైతుల ఆరుగాలం కష్టపడి పండించిన వేరుశెనగ పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులోని పల్లీ రైతులను కలిసి వారి కష్టసుఖాలను, ఇబ్బందులను, వేరుశనగ ధరలను మద్దతు ధరపై అడిగి తెలుసుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కీల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బీ. చంద్రకాంత్, రాజ్ కుమార్, సురేష్లు మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసులు కలిసి పల్లికి ఎంత ధర చెల్లిస్తున్నారు అనే విషయంపై చర్చించారు. మంగళవారం పల్లికి ధర పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తాని ముట్టడించి, నిరసన తెలియజేసిన విషయమై మార్కెట్ సెక్రటరీని శ్రీనివాసులు వివరణ అడగగా పల్లికి ఎగుమతి పర్మిషన్ లేకపోవడంతో ధర పడిపోయిందని గరిష్టంగా రూ.6,500 కనిష్టంగా రూ.4200 ధర పలకడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకపోవడం వలన రైతులకు మద్దతు ధర లభించడం లేదని, ఒక వైపు ఆయనకు భారతరత్న ఇచ్చి, ఆయన సిఫార్సులు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతుల పంటలకు ధరలు పడిపోతున్నాయని. బీజేపీ విధానాల వల్లనే పల్లి రైతులు నష్టపోతున్నారని. ఢిల్లీలో రైతులు రాజధానినీ ముట్టడించి కనీసం మద్దతు ధర అమలు పరచాలని డిమాండ్ చేస్తుంటే ,ఇంకో వైపున రాష్ట్రాల్లో రైతులకు కనీస ధర రాక ,పెట్టిన పెట్టుబడులకు దిగుబడి రాక, అప్పులపాలై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని. తక్షణమే రైతుల పల్లీకి మద్దతు ధర కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలుపరచాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే 16న జరిగే సమ్మెలో రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన వారిలో చంద్రకాంత్, రాజ్కుమార్, సురేష్ వివిధ గ్రామాల రైతులను అడిగి పల్లి కి ధర ఏవిధంగా వచ్చిందని తెలుసుకోగా రూ. 4000 నుంచి రూ.6000 వరకే ధర పలికిందని రైతులు తెలిపారు .

గత ప్రభుత్వం మైనార్టీలకు చేసిందేమిలేదు

- జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్



మహబూబ్‌నగర్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చేసిందేమిలేదని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీ సంక్షేమం కేటాయింపులపై మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడూ మైనార్టీల బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందంటే కచ్చితంగా అమలుచేసి తీరుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టా ఈ బడ్జెట్లో రూ.2260 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.4వేల కోట్లు కేటాయిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని, అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడి చేసి రూ. లక్ష సాయం అంటూ కొద్దిమందికి ఇచ్చారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ముస్లింలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు ఫక్రుద్దీన్ ఖురేషి, పట్టణ అధ్యక్షులు గులాం జహీర్, నాయకులు షాబద్దీన్, పీర్ సాధిక్, ఫహీం, బాష తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ దంపతులను ఆదుకోవాలి : కేవీపీఎస్

మహబూబ్ నగర్ : కులాంతర వివాహం చేసుకున్న వారికి, వారిని ప్రోత్సహించేలా ప్రభుత్వం ముందుకు రావాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో అభినందన సభను మాణిక్యం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ అభినందన సభ ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ ,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఉందని అన్నారు. దేశంలో కుల నిర్మూలన జరగాలని జ్యోతి రావు పూలే, అంబేద్కర్, కమ్యూనిస్టులు నాస్తిక వాదులు అనేకమంది మహనీయులు కుల నిర్మూల కోసం ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. ఆ రోజుల్లోనే మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా పెళ్లిళ్ల చేశారని అన్నారు. కులాంతర మతాంతర వివాహాలను ఆదర్శవంతమైనవిగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివరాలు చేసుకున్న వారిపై దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు . తెలంగాణ ప్రభుత్వం వీరి కోసం కులాంతర వివాహాల ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. వీరికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని అన్నారు. కులాంతరవాలు చేసుకున్న వారికి జీవో 12 ప్రకారం రూ.2.50 లక్షలు ఇవ్వాలి కానీ నేటికీ మన జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న 20 జంటలు 2022, 2023లో ప్రభుత్వ ఇచ్చే ప్రోత్సాహం కోసం అప్లై చేసుకున్నా నేటికీ వారికి ఆర్థిక సహాయం అందలేదని, వెంటనే వారికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి కింద ఒక ఇల్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.10 లక్షలు, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి పూలదండలు వేసి, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ అధ్యక్షులు ఆది విష్ణు, సీఐటీయూ నాయకులు చంద్రకాంత్ , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమం ద్వారా సాధించుకున్న..

భూముల జోలికొస్తే ఊరుకోం..!

- భూముల కోసం జైలుకు వెళ్లాం
- నాడు కమ్యూనిస్టు నాయకులు సహకరించారు
- సాధించుకున్న భూముల్లో 32 ఏళ్ల నుంచి సాగు
- కొందరు కుట్రలు చేసి భూములను గుంజుకునే ప్రయత్నం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎర్రజెండా పార్టీ బాగా సహకరించింది. ప్రభుత్వ భూమిని గుర్తించి పేదలకు పంచారు. భూమిని పేదలకు దక్కుందని పెత్తందారులు తమపై తిరుగుబాటు చేశారు. పోలీసుల అండతో అధికారుల సహకారంతో ఎస్సీ , బీసీలను పొలంలోకి రాకుండా అడ్డగించారు. అప్పటి సీపీఎం నాయకులు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కుంజ బుజ్జి పి మధు పాటూరు రామయ్య స్థానిక నాయకులు బాల్రెడ్డి బాల్ రెడ్డి పరుశ రాములు తదితరుల సహకారంతో 216 సర్వే నెంబర్ లో12.30 ఇతరాలలో జెండాలు పాతి అప్పగించారు. భూమికోసం తమపై అక్రమంగా కేసులు పెట్టి 12 రోజులు జైలు పాలు చేశారు. పార్టీ అండతో ప్రభుత్వం మెడలు వంచి పట్టాలు సాధించాం. ఉద్యమం ద్వారా సాధించుకున్న భూముల కోసం కొందరు ధరణి నీ అడ్డుపెట్టుకొని భూమిపైకి దౌర్జన్యంగా వస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంగూరు మండలం గ్రామ పరిధిలోని 216 సర్వే నెంబర్‌లో ఉన్న 12.30. ఎకరాల ప్రభుత్వ భూమిని అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి ఎస్సీ, బీసీలు 32 మంది సాధించుకున్నారు. 1988 లో సీపీఎం ఇచ్చిన పిలుపుమేరకు.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోతారెడ్డి పల్లి లో ఆ గ్రామ వెంకట్రాంరెడ్డి. లింగారెడ్డి ,లక్ష్మారెడ్డికి చెందిన వారికి అధిక భూములు ఉన్నాయని పార్టీ గుర్తించింది. అదే గ్రామానికి చెందిన దళితులు నిరంజన్ బిచ్చగాళ్ల వెంకటయ్య ఫకీర్ భాషలు వాడాల రామయ్య మొగులాల్ మాచర్ల ఎల్లయ్య తదితర 32 మందికి భూమిలేని నిరుపేదలకు పంచారు. అప్పట్లో భూస్వాములు దళితులపై దాడులకు పాల్పడ్డారు. దళితులు బీసీలకు ఎర్రజెండా ఆశ్రయం కల్పించింది. పెత్తందారులు భూస్వాములకు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్ని నడిపింది. దళితులు బీసీలు ఎర్రజెండా అండతో సాగు



భూములను తప్పించుకునే క్రమంలో పోలీసులు రెవెన్యూ అధికారులు భూస్వాములతో కుమ్మక్కై పేదలపై కేసులను బనయించారు. 20 మంది దళిత బీసీలు 12 రోజులపాటు జైలు జీవితం అనుభవించారు. ఎన్ని ఆటంకాలు కలిగించిన బెదిరించిన భూముల వదలలేదు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి పేదలకు పట్టాలు ఇచ్చింది. అదే భూమిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వాగులో గోలెం బావి తవ్వించారు. కిలోమీటర్ పైప్ లైన్ వేసి పంటలు సాగు చేసుకుంటున్నారు.

ధరణి వచ్చిన తర్వాత..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ధరణిలో భూమి తమకే ఉందని ఇటీవల కొంతమంది సాగు భూమినీ చదును చేశారు. 32 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంత మంది ఆక్రమణదారులు దళితుల భూమిపై కన్నేశారు. ధరణిలో ఉన్న వెసలపాటును దృష్టిలో పెట్టుకొని దళితుల భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లబ్దిదారులకు తెలియకుండానే భూమి రికార్డులు తారుమారు చేస్తున్నారని భూమి పైకి వచ్చి దౌర్జన్యంగా జేసీబీతో చదను చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రజెండా పార్టీతో సాధించుకున్న భూములను తిరిగి అదే పార్టీ సహకారంతో భూములు తగ్గేవరకు పోరాడుతామని దీమా వ్యక్తం చేశారు.

పోరాటాల ద్వారా వచ్చిన భూమిని పోనివ్వం..



పది సంవత్సరాలు పోరాటం చేసి ఎర్రజెండా అండతో సాగు భూమిని సాధించుకున్నాం. 32 ఏళ్ల తర్వాత మా భూమిని కబ్జా చేసుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. మా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు సెంటు భూమి వదలం.

– నిరంజన్ , దళిత రైతు, పోతారెడ్డి పల్లి మండలం.

మళ్లీ ఎర్రజెండా పడతాం..



మాకు ఎర్రజెండా సహకారంతోనే సాగుభూమి వచ్చింది.ఇప్పుడు కొంతమంది ధరంలో ఉన్న వెసలబాటును దుష్టలో పెట్టుకొని మా భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారు. మాకు తెలియకుండానే మా భూముల్లోకి వచ్చి సదును చేస్తున్నారు. మాకు తెలియకుండా మా ఊర్లోకి వస్తే ఎర్రజెండా సహకారంతో మరో ఉద్యమానికి వెనకడం.

– బుచ్చయ్య ,పులిజాల , పోతారెడ్డి పల్లి మండలం.

భూములను పోనివ్వం..



1988లో సీపీఐ(ఎం) ఇచ్చిన పిలుపుమేరకు పోతారెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమిని గుర్తించి పేదలకు పంచడానికి అనేక ఉద్యమాలు చేశాం. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కుంజా బుజ్జిలు సైతం ఇక్కడికి వచ్చి ఉద్యమానికి సహకరించారు. ఈ ఉద్యమంలో పేదలు పార్టీ కార్యకర్తలు సైతం జైలుకు వెళ్లారు. ఇన్ని ఉద్యమాల ద్వారా సాధించుకున్న భూమిని తిరిగి పేదల నుంచి పెద్దలకు ఇవ్వడానికి ప్రయత్నాలు చేయడం సరికాదు. సాధించుకున్న భూమి పై కి ఎవరైనా వస్తే ఊరుకోం.

– బాలరెడ్డి , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : కలెక్టర్



మిడ్జిల్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయి శిఖరాలు అధిరోహించాలని పాలమూరు కలెక్టర్ రవి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యా అవగాహన సదస్సుకు విశిష్టఅతిథిగా కలెక్టర్ ,అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థికి కృషి ,పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని , తమ పూర్తి సమయాన్ని ఈ 30 రోజులు పుస్తక పఠనంపై కేంద్రీకరించాలి అని తెలిపారు. విద్యార్థి ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి పట్టుదల ఎంతో అవసరమని, చదువుకు మించిన గొప్ప ఆస్తి లేదని , ప్రతి విద్యార్థి చదువులో సత్తా చాటి మిడ్జిల్ మండలంలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పిల్లలు బాగా చదివి వారి కన్నా తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని మిడ్జిల్ మండలంలో విద్యలో దిక్సూచిగా నిలవాలని సూచించారు. సక్సెస్ సాధించడం అంటే సంతకాని ఆటోగ్రాఫ్ గా మార్చుకోవడం అని తెలిపారు .మీరు కూడా మీ సంతకాలను ఆటోగ్రాఫ్ గా మార్చేస్థాయికి ఎదగాలని, దానికోసం మీరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు పదో తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు . ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను అభినందించారు. ముఖ్య అతిథులు జిల్లా విద్యశాఖదికారి రవీందర్ మాట్లాడుతూ పదవ విద్యార్థులు ఈ నెల రోజుల విద్యా దీక్ష బూనాలని , ఈ దీక్షలు ద్వారా వంద శాతం పలితాలు ఉండాలనీ సూచించారు. పరీక్షలతో భయభ్రాంతులకు గురి కావద్దు అని మంచిగా చదివి మంచిగా పరీక్షలు రాయాలని అ న్నారు . జాతీయ స్థాయి వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణు కళ్యాణ్ మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులు వారి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని చదవాలని సూచించారు. విద్యార్థుల సమస్యలు చాలా చిన్నవి వాటిని పట్టించుకోకుండా మనసులో నుంచి డిలీట్ చేయాలనీ, మీ దృష్టిని విద్యపైనే కేంద్రీకరించాలనీ , విద్య లేకపోతే భవిష్యత్ శూన్యం అని తెలిపారు. పిల్లలు ఎదుగుదలలో తల్లితండ్రుల గొప్పతనంపై విశదీకరించాడు . విద్యార్థి విద్యల్లో ఎంత ఎదుగుతుంటే సంతోషించే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే నని, ఉపాధ్యాయులను విద్యార్థులు జీవిత కాలం గుర్తుంచుకోవాలని సూచించారు. అందరితో కలిసి మెలసి ఉండాలనీ , స్నేహితులు తమా మైత్రి చిరకాలం కొనసాగించాలన్నారు. విద్యార్థులు తమ వయసుకు మించిన పనులు చేస్తూ జీవితంలో నవ్వుల పాలు కావద్దు అని, మీరు కష్టపడి చదివి ప్రతీ ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలన్నారు. లంచ్ కోసం కోసం కాకుండా లైఫ్ కోసం పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం తరువాత మండలంలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు , మండల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తహసీల్దార్ రాజు నాయక్, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్, ఎంఈఓ మంజుల దేవి, ఎస్సై ఆనంద్, శివ కంత్ ,సంపత్ కుమార్ ,చేయూత ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారిరాఘవేందర్, ముఖ్య సలహాదారుడు మృత్యుంజయ్ కుమార్ ప్రచార కార్య దర్శి శ్రీనివాస్, సభ్యులు బీమ్రజ్, పాషా, జోసఫ్, వసంత కుమార్, రాజా రెడ్డి, అశోక్ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెంకటయ్య సరస్వతి పాల్గొన్నారు.

బీసీలు పోరాడితేనే రాజాధికారం

- బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



మహబూబ్‌నగర్ : బీసీలు ఐక్యంగా పోరాడితేనే రాజాధికారం వస్తుందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అడిగితే వచ్చేది శూన్యం.. పోరాడితేనే రాజ్యాధికారం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఉపాధి ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలలో పెట్టు బడిదారుల పెత్తనం ఎక్కువై బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరగడం లేదని అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ఉనికిని కాపాడు కోవడానికి బీసీలను వాడుకుంటున్న నాయకులు పాలనలో భాగస్వామ్యం కల్పించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పార్టీని కాపాడిన నాయకులకు కాకుండా ఎన్నికల సమయంలో వలస వచ్చిన నాయకులకు సీట్లు కేటాయించి కష్టపడ్డ వారిని అణిచివేస్తున్నారని మండిపడ్డారు. 2014 - 2019 పార్లమెంటు ఎన్నికలకు ముందు వలస వచ్చిన అగ్రకుల నాయ కులకు సీట్లు కేటాయించి బీజేపీ బండారి శాంతి కుమారుకు అన్యాయం చేసిందని , వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నైనా ఆయనకు టికెట్ కేటాయించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలు కూడావచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ గర్ పార్లమెంటు సీటును బీసీల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏనాడూ పాలమూరు ప్రజల సమస్యలను పట్టించుకోని వివిధ పార్టీల కు చెందిన వలస నాయకులు ఓట్ల కోసం దండయాత్ర చేస్తున్నారని స్థానికేతరులు బరిలో దిగితే డిపాజిట్ కూడా దక్క కుండా తగిన గుణపాఠం చెప్పడానికి పాలమూరు ప్ర జలు బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి, వెల్కిచెర్ల మాజీ సర్పంచ్ నాగయ్య, గొడుగునర్సిములు, శివకుమార్, పర్వతాల్, రాజు,చెన్న కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మతతత్వం తప్పా.. ప్రజల కష్టాలు పట్టవు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత రావు



మహబూబ్‌నగర్ : దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్రంలో ఉన్న బీజేపీ పార్టీ నాయకులు గాని మతతత్వ విధానాలు తప్పా ప్రజల కష్టాల పైన ఏనాడూ మాట్లాడారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ మహిళా విభాగం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత మహిళలకే ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి మద్దతు తెలిపిన మహిళల కోసమే ఈ ఆరోగ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. ఉచిత ఆర్టీసీలో ప్రయాణం గాని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ గాని, 2500 మృతి గాని మైళ్ళకు ఎంతో ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించి రాజకీయాల్లో ప్రోత్సహిస్తామని తెలిపారు. ఒక రాష్ట్ర అధ్యక్షులుగా నాకు గోషామహల్ టికెట్ కేటాయించి మహిళలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. అక్కడ బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ మతతత్వాన్ని రెచ్చగొట్టితే మాత్రమే గెలిచాడని, ప్రజలు కష్టాలపై ఆయన ఏ రోజు మాట్లాడలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎందుకు అసెంబ్లీకి రావడం లేదని రాష్ట్ర సమస్యలు చర్చించడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ తన తప్పులను ఒప్పుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఏ ఒక్క స్థానంలో కూడా డిపాజిట్ రాదని జోష్యం చెప్పారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనాన్ని చూస్తే ఆయనకు మహిళా పైన ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వసంత వివిధ మండలా విభాగాల మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేస్తాం

- రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్

మహబూబ్‌నగర్ : జిల్లాలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన పార్టీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీకి మంచి పేరు ఉందని , వచ్చే ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి తప్పక బాధ్యతలు చేపడతారని తెలిపారు.కొత్తగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి పార్టీ లో నాయకులను సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ , జాతీయ నాయకులు జితేందర్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.



ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

- జాతీయ క్వాలిటీ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-వనపర్తి



ప్రజలకు ఆరోగ్యంతో పాటు పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ క్వాలిటీ అసోసియేషన్ సభ్యులు వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం అన్నారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను జాతీయ క్వాలిటీ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ బలవంత్ మక్వానా, డాక్టర్ అమిగియాస్ వసంత్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి, ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత గురించి, ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందికి ఉన్న అవగాహన గురించి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పాలిటి అస్సురేన్స్ అధికారి బాబు నాయక్, వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద భాదితున్ని పరమార్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండలం శాఖపూర్(వై) గ్రామానికి చెందిన సాయికుమార్ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయల తగిలి హైదరాబాద్ అమీర్‌పేటలోని వెల్‌నెస్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హుట హుటిన ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అవసమైన చికిత్స త్వరగా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కుటుంబ సభ్యలకు భరోసాను అందించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు రంజాన్ పాల్గొన్నారు.



వివాహ శుభకార్యాలలో పాల్గొన్న జడ్పీటీసీ

నవ తెలంగాణ-వీపనగండ్ల

ఉమ్మడి మండలంలోని కొప్పునూరు గ్రామ ఆగన్న గారి చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు పెబ్బేరు వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగు అరవింద్ రెడ్డి, సంతోషిల శుభకార్యానికి వెళ్లి నూతన వదలను, చెల్లెపాడు గ్రామంలో వెంకట రాములు చిన్ననాటి మిత్రుడు ఆహ్వానం మేరకు వారి కుమారుడు మదన్మోహన్, పూజిత వివాహానికి హాజరై నూతన వధూవరులను చిన్నంబాయి జెడ్పిటిసి కే సి రెడ్డి, వెంకటరమణమ్మ చిన్నారెడ్డి , కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్ ఆశ్విరదించారు. వీరి వెంట నాయకులు జీవీకే నాయుడు స్వామి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకల్లో నాయకులు



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గంగిచెట్ రాము, నాగమణి దంపతుల గృహ ప్రవేశ వేడుకలు హైదరాబాద్ లోని జగద్గిరి గుట్టల్లో బుదవారం నాడు ఘనంగా జరిగాయి.కొత్తపల్లి,దుప్పల్లి, తిర్మలాయపల్లె గ్రామాల నాయకులు గృహ ప్రవేశానికి హాజరై పూజలు చేపట్టారు.అనంతరం రాము గ్రామ స్థాయి నుండి ఎదిగిన వివరాలపై అడిగి తెలుసుకొని అభినందించారు.కార్యక్రమంలో నాయకులు మనోహర్,నగిరి అంజనేయులు,మల్లేష్,రాజు,మహేందర్,సతీష్,రవి,శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా యూత్ నాయకుని జన్మదిన వేడుక

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన యువజన నాయకులు గొడుగు రవికుమార్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లో బుధ వారం ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, యువజన నాయకులు జన్మదిన సందర్భంగా కేకును కట్ చేయించి తినిపించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌కు సమ్మె నోటీస్



ఆత్మకూరు : జిల్లా ఆత్మకూరు మున్సిపల్ మేనేజర్‌కు ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ సమ్మె నోటీస్ బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర ఇవ్వడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయి కనుక ఆత్మకూర్ మున్సిపల్ వర్కర్లు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి సి.రాజు, ఆత్మకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, ఆశన్న, సతీష్, తులసి రామ్, వెంకటన్న, చంద్రబాబు, జగదీష్, బాలకృష్ణ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం..

బల్మూరు : మండల కేంద్రం బల్మూరుకు చెందిన బిజ్జ రాములు అనే రైతుకు చెందిన పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమయింది. అక్కడే ఉన్న పశువులకు తృటిలో ప్రమాదం తప్పింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పొలంలో నిల్వచేసిన పశుగ్రాసం బుధవారం గడ్డివామి దగ్ధమైనట్లు తెలిపారు. పక్కనే చెట్టు కింద కట్టేసిన నాలుగు బర్లు, రెండు ఆవులు మంటలకు తట్టుకోలేక తాళ్లు తెంపుకొని బయటపడ్డాయని తెలిపారు. ఈ ప్రమాదంలో 6 బండ్ల పశుగ్రాసం దగ్ధం కాగ రూ.30వేల విలువ చేసే గడ్డి దగ్ధమైందని తెలిపారు. పక్కన ఉన్న బీడు పొలంలో ఎండు గడ్డికి ఎవరో నిప్పు పెట్టడంతో కాలుతూ వచ్చి గడ్డివామి తగలబడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. బాధిత రైతుకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని చుట్టుపక్కల రైతులు, ప్రజలు కోరారు.

బీజేపీ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి

పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి




కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె -గ్రామీణ భరత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాల ని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారాలోకి వచ్చి 10ఏండ్లు పూర్తయిందన్నారు. అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచేదిన్ అయేగా, విశ్వగురు, అత్మనిర్బర్ భరత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినదలిచ్చిన ఏమి ఒరగలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్స రానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినారు. నేడు ఉద్యోగ కల్పన పోయింది. నిరుద్యోగం గత 50సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. శ్రామికుల నిజ వేతన వేతనాలు 20శాతం తగ్గిపోయాయి. ప్రపంచంలో 125 దేశాలలో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉంది. మన అభివృద్ధిలో 191 దేశాల లో ఇండియా 132వ స్థానంలో ఉంది హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోషం జీవన సూచి 2023 ప్రకారం 180 దేశాలలో భారత్ 160 స్థానంలో ఉంది. బీజేపీ నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుంది. ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతునది. నేషనల్ మనిటైజేషన్ పైపులైన్ ఎన్ఎంసి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేల వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది. కార్మికులు మధ్యతరగతి ప్రజలలో అత్యధికలు పాలసీదార్లుగా ఉన్న (ఎల్ఐసీ) వాటలను అమ్మేందుకు తెగ బడింది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వాలంబనకై ముప్పు తెస్తున్నాయి. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కార్డులను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కులను కాలరాస్తున్నది. పీఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12గంటల పని విధానాన్ని అమలు లోకి తెస్తుంది. కాంటాక్ట్ లేబర్ విధానాన్ని అన్ని రంగాలలో మరింత పెంచి శ్రమ దోపిడికి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించేందుకు బీజేపీ ప్రభుత్వం అంగీకరించడం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తింపజేసే ఈపీఎస్, పెన్షన్ నెలకు రూ.10వేలు పెంపు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ ఓపీఎస్ ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషన్ నియమించకుండా జోక్యం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్. రమేష్, జిల్లా నాయకులు మద్దిలేటి, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వ్యకాస నాయకులు తెలిపారు. మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినారని, నేడు ఉద్యోగ కల్పన పోయిందని గుర్తు చేశారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. బీజేపీ నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయని, అదేవిదంగా ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని వెల్లడించారు. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తోందని, కార్మికులు మధ్య తరగతి ప్రజలలో అత్యధిక పాలసీదార్లుగా ఉన్న (ఎల్ఐసి) వాటలను అమ్మేందుకు తెగ బడిందన్నారు. ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వాలంబనకై ముప్పు ఉందని, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కార్డులను తెచ్చిందని ఎద్దేవా చేశారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తిపలికి, సమ్మె హక్కులను కాలరాస్తున్నదని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాములు, పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, వ్యకాస కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, చిరంజీవి, వెంకటన్న, ఎన్‌పీఆర్‌డీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో రైతు సంఘం, సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తిరుపతయ్య సీఐటీయూ మండల నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, రైతు కార్మిక వ్యతిరేక విధానాల్లో అవలంబిస్తుందని, కార్పొరేట్‌లకు మేలు చేసే విధంగా పనిచేస్తుందని అన్నారు. కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని, వివిధ రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రంగస్వామి, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె.. గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ అమరచింతలోని భగత్‌సింగ్ నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎస్.అజయ్, ఎస్.ఈ.శ్యామ్ సుందర్‌లు మాట్లాడు తూ.. రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే.ప్రకాశం, ఏ.నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో...



ఆత్మకూర్‌లో...



వీపనగండ్లలో...

ఆదర్శ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- వనపర్తి

కులంతర వివాహం చేసుకున్న ఆదర్శ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ వనపర్తి జిల్లా కమిటీ, పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కులాంతర, ఆదర్శ వివాహం చేసుకున్న గంటలకు బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజ్, ప్రజావాగ్గేయకారులు రాజారాం ప్రకాష్, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గట్టన్న పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ భారత దేశంలో ఉందని అన్నారు. దేశంలో కుల నిర్మూలన జరగాలని, జ్యోతిరావు పూలే అంబేద్కర్ కమ్యూనిస్టులు నాస్తిక వాదులు అనేకమంది మహనీయులు కుల నిర్మూలన కోసం ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆ రోజుల్లోనే మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా పెళ్లిళ్లు చేశారని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాలు ఆదర్శమైనవిగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీరి కోసం కులాంతర వివాహాలకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. వీరికి ప్రభుత్వ రక్షణ కల్పించాలని, కులాంతర వివాహం చేసుకున్న వారికి జీవో 12 ప్రకారం 2,50,000 ఇవ్వాలని, కానీ నేటికీ మన జిల్లాలో కులాంత వివాహం చేసుకుంటే జంటలకు ఆర్థిక సహాయం అందలేదన్నారు.



వెంటనే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి కింద ఒక ఇల్లు, పది లక్షల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగాలలో రెండుసార్లు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న ప్రకాష్, మానసలను పూలదండలు వేసి శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కెవిపిస్ జిల్లా నాయకులు మల్లెపు నరసింహ, రవి, బాలకృష్ణయ్య, నరసింహ, లక్ష్మణ్, రామస్వామి, కురుమయ్య, చందు పాల్గొన్నారు.

బీజేపీ ధమనకాండను ఖండించండి

- కార్మిక సంఘాల ఆగ్రహం

నవ తెలంగాణ- ఆత్మకూరు.

ఢిల్లీలో రైతులపై బీజేపీ ధమనకాండను ఖండించండి. రైతు వ్యవసాయ. కార్మిక సంఘాల ఆగ్రహం. అమరచింతలో బుధవారం నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్.గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు టీ.రాఘవేంద్ర, చెరుకు సంఘం జిల్లా నాయకులు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పక్కకు పెట్టిన బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్‌కు మాత్రం భారతరత్న అవార్డు ప్రకటించి చేతులు దులుపుకున్నదని. కానీ ఆయన సూచించిన సిఫార్సులను అమలు చేయడంలో మాత్రం బీజేపీ విఫలమైందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు. కరోనా కష్టకాలంలో దేశ రాజధాని ఢిల్లీలో రైతులు 16 నెలల పోరాటం చేయగా సుదీర్ఘమైన పోరాటానికి దిగివచ్చిన బీజేపీ ప్రధాని రైతుల హామీలు నెరవేరుస్తమని రాతపూర్వకంగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలం కంటే క్రూరమైన చర్యలను రైతులపై బీజేపీ ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. భారీకేడ్లు ముళ్లకంచలు. డ్రోన్ కెమెరాల ద్వారా విషవాయువులను ప్రయోగించడం లాంటి చర్యలకు. పాల్పడుతున్నదని రైతుల పట్ల బీజేపీకి ఏమాత్రం ప్రేమ ఉందో ఇప్పుడు అర్థమవుతుందని అన్నారు. ప్రధాని మోడీ గారు సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా తిరుమలి శ్రీనివాసులు రైతులకి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. రైతులు పేర్కొన్న డిమాండ్లను నెరవేర్చి శాంతియుత వాతావరణ నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలి శ్రీనివాసులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ ఫలితాల్లో జాగృతి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- వనపర్తి

జై జై 2024 ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ కార్పొరేట్ ఫలితాలలో జాగృతి విద్యార్థులు వనపర్తి జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం వెలువడిన జేఈఈ 2024 ఫలితాలలో కళాశాల నుంచి కే.స్నేహిత 89.08, అనన్య 84.37, శ్వేత 83.56, జి.కావ్య 80.37, పర్సంటేజ్‌తో పాటు 15 మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ కు అర్హత సాధించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సాధారణ విద్యార్థులతో ఎలాంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెండు సంవత్సరాలు క్లాస్ రూమ్ ప్రోగ్రాం తోనే ఈ ఫలితాలు సాధించడం అద్భుతం అని ఆయన కొనియాడారు. 25 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ 2024 పరీక్ష రాయగ 19 మంది విద్యార్థులు ఐఐటి 2024 అడ్వాన్స్‌కు అర్హత సాధించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తమ కళాశాలలో జేఈఈ, నీట్, ఎంసెట్ బ్యాచులకు కార్పొరేట్ ప్రోగ్రాం, మెటీరియల్ తో పాటు 25 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులతో ప్రత్యేకమైన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యాజమాన్య సభ్యులు అంబటి వినోద్ కుమార్ శ్యామ్ కుమార్, సత్యనారాయణ, భాస్కర్, అధ్యాపక అధ్యాపక ఇతర బృందం ప్రత్యేకంగా అభినందించింది.



3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు

బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఎంపికకు జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రామ్‌లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంలో రెసిడెన్షియల్ విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలకు ప్రతీ విద్యార్థికి రూ.42వేలు చెల్లిస్తుందని తెలిపారు. 2024 విద్యా సంవత్సరంలో డేస్కాలర్ విద్యార్థికి రూ.28వేలు చెల్లిస్తుందన్నారు. ఈ పథకంలో మూడేళ్లు పూర్తయిన పాఠశాలలు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల కోసం కలెక్టరేట్ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈనెల 19 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. డీఈఓ/డీఎస్ఈ గుర్తింపు ఉత్తర్వుల కాపీ, పాఠశాలల మేనేజ్‌మెంట్ వివరాలు, తరగతుల వారిగా మొత్తం విద్యార్థుల సంఖ్య, ఎస్సీ విద్యార్థుల సంఖ్య, గత 5ఏండ్లలో 7వ తరగతి, 10వ తరగతులలో ఉత్తీర్ణత, మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత అయిన వారి సంఖ్య పాఠశాలలోని తరగతి, నివాసగదులు, టాయ్‌లెట్స్, బాత్ రూముల సంఖ్య, కంప్యూటర్ లాబ్ వివరాలు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు విద్యార్హతలు, పనిచేస్తున్న తేది వివరాలు, పాఠశాలలో విద్యార్థుల నుండి తీసుకొంటున్న ఫీజుల వివరాలు(ట్యూషన్ ఫీజు, బోర్డింగ్, దుస్తులు, స్టేషనరీ, బూట్లు మొత్తం రూపాయలు). పాఠశాల ఫీజు డీఎఎఫ్ఆర్‌సీ వారు ఆమోదించినదా? లేదా అనే వివరాలను సమర్పించాలని ఆయన కోరారు.

స్కాలర్‌షిప్‌కు నలుగురు విద్యార్థినీలు ఎంపిక

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంతూర్ ఉమెన్ స్కాలర్‌షిప్‌కు నలుగురు విద్యార్థినీలు సోనీ, పూజిత, నాజ్ కతున్, హసిబా బేగంలు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ శర్మ తెలిపారు. స్కాలర్‌షిప్ నిబంధనల ప్రకారం వారు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి డిగ్రీ కూడా ప్రభుత్వ కళాశాలలో చదివితే దీనికి అర్హత సాధిస్తారన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకు మూడు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.24వేల చొప్పున విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగశేషయ్యకు గ్రామ పంచాయతీ కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్‌ను సమ్మె జయప్రదం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు గ్రామ పంచాయతీ కార్మికులలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, బాలస్వామి, మల్లయ్య, మద్దిలేటి, భాస్కర్, రవి, రవీందర్, చెన్నమ్మ, ఎల్లమ్మ గౌరమ్మ, చంద్రకళ, సకినాబీ పాల్గొన్నారు.

ప్రోత్సహించాలి : ఫిజిక్స్ అరుణ్



కందనూలు : జేఈఈ మెయిన్ తొలి విడత పేపర్-1 ఫలితాల్లో తను స్థాపించిన ఐన్ స్టీన్ అకాడమీలో పాఠశాల స్థాయిలో ఫిజిక్స్ ఫౌండేషన్ కోర్సు పొందిన విద్యార్థులు శ్రీచరణ్ 99.99, లాస్యప్రియ 99.67, హరిప్రియ 97.23 తదితరులు అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ఫిజిక్స్ ఫ్యాకల్టీ ఫిజిక్స్ అరుణ్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ గత 19ఏళ్లుగా తన విద్యా ర్థులు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఇంజనీరింగ్, మెడికల్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, టీటీసీ వంటి కోర్సుల్లో జాతీయ, రాష్ట్ర, యూనివర్సిటీ స్థాయిల్లో అత్యున్నత ర్యాంకులు సాధించారని, ప్రతిభకు ప్రాంతంతో పనిలేదని, స్థానిక అధ్యాపకుల ప్రతిభ, అంకిత భావం కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారన్నారు.

ఎస్సైకి సన్మానం..



వెల్దండ : వెల్దండ ఎస్సైగా నియమితులైన ఎం.రవిని జియగుడా యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో వెల్దండ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నారకట్ల రమేష్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవీందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, మహిపాల్ నాయక్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు



ఉప్పునుంతల : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని రైతులకు జిల్లా నాబార్డు సూచన మేరకు డీసీసీబీ అచ్చంపేట బ్రాంచ్ వారు రైతులకు, బ్యాంకు ఖాతాలు, రుణాలపై సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్ రావు, ఏజీఎం అభయ్ కుమార్ అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పంట రుణాలు పొంది ఆ రుణాలు సకాలంలో చెల్లించిన వారికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినచో వారికి సంఘం వ్యక్తిగత ప్రమాద భీమా చెల్లిస్తుందన్నారు. మా సంఘం ద్వారా 3,852 మంది సభ్యులకు వ్యక్తిగత ప్రమాద భీమా చెల్లించామని తెలిపారు. ఇట్టి సభ్యులలో విగ్నేష్‌పూర్ గ్రామ వాసి చిలికేశ్వరం బొజ్జెమ్మ ఏప్రిల్ 28, 2023న పిడుగుపాటుకు గురై మరణించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు బుధవారం సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్ రావు, డైరక్టర్లు సూరం నారాయణ్ రెడ్డి, ఆలూరి శ్రీను, సంఘ సిబ్బంది చేతుల మీదుగా రూ.2 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



వంగూరు : మండలంలోని ఉల్పర గ్రామానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్ అహ్మద్(33) మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే నీటి సంపు మోటారు పెట్టగా నీళ్లు రాకపోవడం తో మోటారును రిపేరు చేయటానికి దానిని రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడగా ఇమ్రాన్ సోదరుడు సల్మాన్ అహ్మద్ చూసి వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి ఇమ్రాన్ మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఉల్పర గ్రామంలో విద్యుత్ బుడ్డి ప్రాబ్లం ఉండి గ్రామం మొత్తం అక్కడక్కడ వస్తువులు కూడా కరెంటు షాక్ వచ్చేదని పలువురు తెలిపారు. మృతుని తండ్రి ఇంతియాజ్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పి.మహేందర్ తెలిపారు.

24 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టీసీసీ) పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి 27 వరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు డీఈఓ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ లోయర్ పరీక్ష 25న ఉదయం 10గంటల నుండి మధ్యానం 1గంటల వరకు, మ. 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, అదే విధంగా టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ హైయర్ పరీక్ష 26 నుండి 27వరకు ఉదయం10గంటల నుండి మధ్యానం 1గంటల వరకు, మధ్యానం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, 27న నిర్వహించే పరీక్ష ఉదయం10గంటల నుండి మధ్యానం 1గంటల వరకు నిర్వహిస్తామని, డ్రాయింగ్ లోయర్ పరీక్ష 24 నుండి 27 వరకు ఉదయం 10గంటల నుండి మధ్యానం 12.30గంటల వరకు, మధ్యానం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు నిర్వహిస్తామని, అదే విధంగా డ్రాయింగ్ హైయర్ పరీక్ష 24 నుండి 27 వరకు ఉదయం 10గంటల నుండి మధ్యానం12.30గంటల వరకు, మధ్యానం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు నిర్వహిస్తామని, టెక్నికల్ కోర్స్ పరీక్షలు రాస్తే అభ్యర్థుల హాల్ టికెట్ కోసం www.bse.telangana.gov.in అను వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా టైలరింగ్ మిషన్లను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : ప్రజా సంఘాలు



నవతెలంగాణ-బిజినేపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బిజినపల్లి మండల కేంద్రంలో సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు అయ్యిందని, ఈ పదేండ్ల కాలంలో కార్మికులు, కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం హామీని అమలు చేయలేదన్నారు. కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలందరికీ తెలపాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికలలో భారత్ వెలిగిపోతుంది. అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర్ భారత్, మేకిగ్ ఇండియా వంటి మోసపూరిత హామీలు ఇచ్చిన ఏమి ఒరగలేదన్నారు. బీజేపీ హయాంలో నిరుద్యోగం గత 50ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చినపాగ శ్రీనివాసులు, ఐఎన్‌టీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఆటో యూనియన్ నాయకులు సత్యం, సూరి, షకీల్, తిరుపతయ్య, రాజు, ఆంజనేయులు, మల్లేష్, కార్మికులు పాల్గొన్నారు.



తెలకపల్లి : ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలనీ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతత్వ విధానాలను అవలంబిస్తూ ప్రతిఘటనలకు పూనుకోవాలని చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నరేంద్రమోడీ తీసుకొచ్చిన కార్మికుల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలన్నారు. దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుడు సి.రామకృష్ణ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ మహేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ మైసమ్మ పార్వతమ్మ రాముడు, బాలస్వామి, చంద్రమ్మ, పర్శరాములు, వెంకట్, లక్ష్మయ్య, బాబు, పాల్గొన్నారు.



తాడూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక, దళిత ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు డీహెచ్‌పీఎస్ సంపూర్ణ మద్దతును ఇస్తుందని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మె జయప్రదానికి డీహెచ్‌పీఎస్ కార్యకర్తలు, నాయకులు జిల్లాలోని శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి పదేండ్లయ్యిందని, ఈ 10ఏండ్ల కాలంలో కార్మికులకు, కర్షకులకు, దళిత, గిరిజనులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. అసంఘటితరంగ కార్మికవర్గానికి సామాజిక భద్రత చట్టాన్ని



తీసుకురావాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. అందుకై అన్ని ట్రేడ్ యూనియన్లు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు సామాజిక సంఘాలుతో జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

పెద్దకొత్తపల్లి : ఈనెల 16న దేశవ్యాప్తంగా రైతాంగ, కార్మిక, కర్షక, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని సీపీఐ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ నాయకత్వంలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులలు కార్మిక దోపిడీ చట్టాలన్నారు. ఈ చట్టాలపై గతంలో భారతదేశంలోని ప్రజా సంఘాలు అన్ని పెద్ద ఎత్తున చలికి వణుకుతూ ఢిల్లీ పట్టణంలో సంవత్సరం పాటు పోరాటం చేస్తే హామీలు హామీలుగానే మిగిలిపోయాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా అన్ని వర్గాల ప్రజా సంఘాలు ప్రజలు ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను తలపెట్టాయన్నారు. అందుకు ప్రజా సంఘాలు ఏఐటీయూసీ, బీకేఎంయూ, ఏఐకేఎస్, రైతు వ్యవసాయ కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విధేయుడు, కల్వకోల్ శాఖ కార్యదర్శి కురుమయ్య, సాయిలు, రాధాకృష్ణలు పాల్గొన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ధమనకాండను ఖండించండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులపై ధమనకాండను ఖండించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసిన సందర్భంగా చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న సందర్భంలో రైతు సంఘాలకు పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంగళవారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తుంటే ఢిల్లీలో పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి లాఠీచార్జి, నీటి ఫిరంగులు, రబ్బర్ బుల్లెట్లు, బాష్ప వాయువు డ్రోన్లతో ఉపయోగించడం దుర్మార్గమని రైతులపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన పిలుపుచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని రాతపూర్వకమైన హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కి ఆయన చనిపోయిన తర్వాత భారతరత్న ఇవ్వడం బీజేపీ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. రైతు సంఘాలకు ఎస్‌కేఎంకు రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలు ఢిల్లీ ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం పరిహారం ఇస్తామని స్వామినాథం కమిటీ సిఫార్సుల ప్రకారంగా రైతుల పంటలకు మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేస్తామని కేంద్ర హోం మంత్రిపై చర్యలు తీసుకుంటామని ఢిల్లీ రైతుల పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తదితరుల డిమాండ్లతోటి రాతపూర్వకంగా హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నా వాటిని అమలు చేయాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై దాడులు ఏంటని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటులో మద్దతు ధరల చట్టం చేయాలని రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం లేకపోవడంతో ఏటా దేశవ్యాప్తంగా రైతులు నాలుగు లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న అప్పులను మాఫీ చేయాలని 60ఏళ్లు దాటిన రైతాంగానికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర డిమాండ్లతో రైతులు పోరాటం చేస్తున్నారన్నారు. ఇట్టి హామీలు అమలయ్యేంత వరకు కూడా ఢిల్లీలో రైతులు ఉద్యమం కొనసాగుతుందని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు హెచ్చరించారని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు ఎం.రమేష్, నాగరాజు గౌడు, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, బాలరాజు, నాయకులు సత్యం, శివ, సురేష్, రైతులు పాల్గొన్నారు



వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గల రెండవ అంగన్వాడీ సెంటర్‌లో బుధవారం వసంత పంచమి సందర్భంగా అంగన్వాడీ టీచర్ కృష్ణమ్మ విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి పూజ నిర్వహించి విద్యార్థులకు వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయిస్తే చాలా మంచిదని ఆమె అన్నారు.

లోన్ డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-వెల్దండ

గత సంవత్సరం గిరిజనుల పేరిట మాడా లోన్ శాంక్షన్ అయినా నేటికీ లబ్ధిదారులకు ఆ డబ్బు అందలేదని, వెంటనే చొరవ తీసుకొని శాంక్షన్ అయిన డబ్బు ఇప్పించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, మండల గిరిజన సంఘం అధ్యక్షులు పంతుల నాయక్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, టక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ తిరుపతయ్యని ఆదర్శంగా తీసుకోవాలి : ఎంవీఐ



నవతెలంగాణ-కందనూలు

జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహిస్తున్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ డిపోలో డిపో మేనేజర్ పి.దేవరాజు అధ్యక్షతన నిర్వహించిన అవార్డు ఫంక్షన్‌కు ముఖ్యఅతిథిగా ఎంవీఐ నవీన్‌కుమార్ హాజరయ్యారు. జనవరి నెలలో ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్లకు ఎక్కువ డీజిల్ ఆదా చేసిన డ్రైవర్లకు, బెస్ట్ మెకానికులకు, టిమ్ము డ్రైవర్లకు అవార్డ్స్ అందజేశారు. గత 26ఏళ్ల నుండి ఆర్టీసీలో ఉద్యోగం చేస్తున్న ఎం.తిరుపతయ్య 150272 డ్రైవర్‌ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతయ్యని ఆదర్శంగా తీసుకొని అందరూ డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్ చేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడరాదని, మద్యం సేవించి డ్యూటీకి రాకూడదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ప్రతి డ్రైవర్ బస్సును లెఫ్ట్ సైడ్‌లో నడిపించాలన్నారు. పాదాచారులను గమనిస్తూ ముందు వచ్చే వెహికల్ గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ డిపోలో ఎలాంటి యాక్సిడెంట్ లేకుండా ప్రతి డ్రైవర్ బాధ్యతతో ఉద్యోగం చేసి డిపోను ప్రథమ స్థానంలో ఉంచుతారని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్.భాస్కర్, బాల్ రెడ్డి, ఎడీసీలు జే.శ్రీనివాసులు, పరశురాం, యాదయ్య, జలీల్, అవార్డు గ్రహీతలు ఎంపీ.రెడ్డి, బాబయ్య, బాలరాజు, మహిముద, షహీన్ బేగం, సత్యం, ఏ.సత్తయ్య, మెకానికులు నరసింహ, వెంకట్ రాములు, వివిఎస్.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

కందనూలు : పీఆర్‌టీయూ తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా సమావేశంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ యుగేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై సంఘం పటిష్ఠత కొరకు సంఘ బాధ్యత ఉన్నవారందరు సభ్యులకు సభ్యత్వం చేయించుటకు ప్రయత్నం చేయాలనీ సూచించారు. అదేవిధంగా పీఈటీ ఉత్తీర్ణత లేకున్నా పదోన్నతులు ఇవ్వాలని, 317 జీవో ద్వారా నష్టం పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయటం ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఉపాధ్యాయులందరికీ వారి స్థానికతను బట్టి వారు కోరుకునే స్థానాలు ఇవ్వాలన్నారని జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు తెలిపారు. వేసవి సెలవు లోపు స్పౌజ్ వారికి బదిలీలు జరుగుతాయని, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించిన అంశాలు క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా నూతన కమిటీ ఎన్నిక, సంఘ పటిష్ఠ కొరకు తీసుకోవాల్సిన చర్యలు, జిల్లా అధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాయి రెడ్డి, జిల్లా కోశాధికారి పి.శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అమర్ సింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జ్యోత్స్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు నందకిషోర్, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీవాణి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బురాన్ ఎన్నికయ్యారు. ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారులు శ్యాంబాబు, అధ్యక్షులు మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నాగిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మహబూబ్‌నగర్ జిల్లా వ్యవహరించారు.

కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం

- శ్రీస్వామివారిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని పాలెంలో1962 వెలిసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీవారి సామూహిక కళ్యాణం ఉత్సవంలో వివిధ ప్రాంతాల నుండి 295మంది దంపతులు కళ్యాణోత్సవ ఆర్జిత కైంకర్యాసేవలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కైంకర్యంలో వేద పండితులు అర్చక బృందం వారి ఆధ్వర్యంలో స్వామివారికి ఎదుర్కొల్లు, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, రక్షాబంధనం యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యాదానం మాంగల్యధారణం, మాల మార్పిడి, తలంబ్రాలు వారనం మాయురం, ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాల గోష్టి వేదమంత్రోచరణాల మధ్య, భజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ సూపరెంటెంట్ గైక్వడ్ వైభవ్ రఘునాథ్ దంపతులను శాలులతో సత్కరించి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు వేద తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఆర్జిత సేవాభక్తులకు తిరుమలతిరుపతి నుండి తీసుకొచ్చిన శ్రీవారిలడ్డు ప్రసాదం, శ్రీవారి కళ్యాణ చిత్రపటాన్ని ప్రత్యేకంగా కళ్యాణకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండిత అర్చకబృందం విజయరాఘవా చార్యులు, కొరవి రామానుజాచార్యులు, జయంత్ శుక్ల, అరవింద్, చక్రవర్తి, ఆలయ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డి, కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు, ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్, గోవిందులావణ్య, నాగరాజ్, సభ్యులు గోపాలస్వామి, సురేందర్, బాలస్వామి, ఆలయ సిబ్బంది శివకుమార్, బాబయ్య, స్వామివారి సేవకులు జగదీష్, వివిధ ప్రాంతాలనుండి భక్తులు, మహిళలు, వేలాదిగా పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE, AT: KALWKURTHY
O.S.NO.197 OF 2023
BETWEEN:
N.Sukhanya & Others ...Plaintiffs
AND
N.Kaxmamma & Others ...Defendants

To,
All Concerned (D-6)

Please take notice that the plaintiffs have filed the above suit for Declaration of Legal Heir, to declaring them as the legal heirs of Late **Sri.N.Bal Reddy, S/o.Late Sri.N. Narayana Reddy@Narayya, R/o. Kalwakurthy** Town, Nagar kurnool District, who died, the said case is stands posted **on 29-02-2024 at 10:30.A.M.** if any person having any objections or claims they may be appeared before the above court on the said date and time either on person or through an advocate, failing which the matter will be decided basing the documents available on record.

//BY ORDER//
M/S.K.CHIRANJEEVI REDDY
P.GRAHITHA GRACE
ADVOCATES
H.No.13-3-84/2/3, Flat No.G-3,
Goutham Nagar Colony,
Dilsukhnagar, Gaddiannaram,
Hyd-60. Cell:9100765061

తేది; 14-02-2024
మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి నాగర్ కర్నూల్ జిల్లా
ఓ.యస్.నం.194 ఆఫ్ 2023
మధ్యన:
వావిలాల మునింద్ర .... వాది
మరియు
తహసిల్‌దారు వెల్దండ మరియు ఇతరులు ...ప్రతివాది

టు.
వావిలాల మునింద్ర భర్త గోపినాథ్.వయస్సు; 33 సం॥ వృత్తి;గృహిణి.ఇం.నెం.12-06,తిలక్ నగర్,కల్వకుర్తి గ్రామము మరియు మండలము నాగర్‌కర్నూల్ జిల్లా గారు గౌ॥జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,కల్వకుర్తిలో దావా వేసినారు.తేది; 18-03-2023 నాడు బాల్‌గూరి అంజమ్మ @ బాల్‌గురి @ ఉప్పరి అంజమ్మ R/o తండ్రి మునలయ్య గ్రామము కుప్పగండ్ల,వెల్దండ మండలము,నాగర్‌కర్నూల్ జిల్లా గారు మరణించినాడు.అంజమ్మ పేరు పైన మూడు అర్రల ఇల్లు కలదు.అంజమ్మకు వావిలాల మునింద్ర నేను వారసునాలను అని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు.అట్టి దావాకు సంబంధించి తేది;29-02-2024 నాడు ఉదయం 10;30 గం॥లకు నాడు అంజమ్మకు సంబంధించి మునింద్ర కాకుండా వేరే ఎవరయిన వారసులు ఉన్నటయితే మీరు గాని మీ తరుపున ఎవ్వరయినా న్యాయవాదితో గాని కోర్టుకు హజరు కాగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు ఇవ్వబడును.

"కోర్టు తీర్పు ప్రకారంగా"

ఇట్లు
మల్లేష్ యాదవ్
అడ్వకేట్

వివాహ వేడుకల్లో.. జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



ధరూర్ : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మండల కేంద్రానికి చెందిన కురువ రాముడు, గోవిందమ్మ కుమారుడు వీరేష్ వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ధరూర్ మండల మర్లబీడు గ్రామంలో మాలిచెట్టి బుడన్న కుమారుడు గోవర్ధన్ , పలు వివాహ వేడుకలలో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల రాజ శేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. వీరి వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, పెదొడ్డి రామకృష్ణ, జగదీష్, ధరూర్ రవి, బోయ మల్లన్న, దడవాయి నరసింహులు, యర్సన్ దొడ్డి గోవింద్, జంబయ్య, దర్శిల్లి, పరుశ, సవారన్న, అంజి , ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాళ్ల సురేష్ , కే.పద్మ రెడ్డి , బట్టి వీరప్ప , ఉరుకుంద, వీరేష్, కే.శాంతప్ప, నాగిరెడ్డి,కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం



ధరూర్ : ధరూర్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను కాంగ్రెస్ కేకేసి ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శాలువాతో సన్మా నించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరూర్ మండల, గ్రా మాల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదార్లకు సమ న్యాయం అందించాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. ఎస్సై సాను కూలంగా స్పందిస్తూ భారత రాజ్యాంగం ప్రకారం నాకు ఇచ్చిన బాధ్యతలను బట్టి సాధ్యమైనంత వరకు పేద ప్రజలకు సానుకూలంగా ఉండి ధరూర్ మండల ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు చే పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలిన కానిస్టేబుల్ అభ్యర్థులు

జోగులాంబ గద్వాల : జిల్లా నుంచి పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు బస్సులను కలెక్టర్ బీ.ఎం సంతోష్ జెండా ఊపీ ప్రారంభించారు. బుధవారం సమీ కృత కార్యాలయ ఆవరణలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు కానిస్టేబుళ్ళు బయలుదేరే రెండు బస్సులను అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి పోలీసు శాఖ పరిధిలో 188 మంది పురుషులు , 34 మంది మహిళలు మొత్తం 222మంది పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని, వీరికి హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్నారని తెలిపారు. జిల్లా నుంచి మొత్తం ఐదు (5) ప్రత్యేక బస్సుల్లో పోలీసు కానిస్టేబుల్ అందరిని హైదరాబాద్‌కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ.ఆర్ డీఎస్పి నరేందర్ రావు , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జీచే విచారణ జరపాలి : ఐద్వా



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రం లోనీ సీఐటీయూ ఆఫీస్‌లో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లోని ఇమాంపేట గురుకుల విద్యార్థిని వైష్ణవి మృతి పై సిట్టింగ్ జడ్జీ చే విచారణ జరిపించాలని, మృతి చెందిన వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల కళాశాలలో వైష్ణవి మృతి చెందిన విశయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ హాస్టల్ సిబ్బంది మీ అమ్మాయి ఉరేసుకొని చనిపోయిందని తల్లిదండ్రులకు చెబితే విద్యార్థిని శరీరంపై గాయాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. వైష్ణవి చనిపోయాక తల్లిదండ్రులు, పోలీస్ లు రాకముందే డెడ్ బాడీ ని ఆసుపత్రి కి తీసుకెళ్లడం అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు.సూర్యాపేటలో గురుకుల విద్యార్థిని భువనగిరిలో సంక్షేమ హాస్టల్లో భవ్య, వైష్ణవి విద్యార్థుల మరణాలపై సమగ్ర వివరాలు తెలియాలంటే సిట్టింగ్ జడ్జీ చేత సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. విద్యార్థులు ఆత్మహత్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మణెమ్మ , పద్మమ్మ ,వెంకటమ్మ ,పుష్ప, లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి

- ముగిసిన జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు



అలంపూర్ : ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలలో జోగులాంబ దేవీ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వసంత పంచమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి మహా పూర్ణాహుతి, సహస్ర ఘటాలకు కలశ పూజ, జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం, సహస్ర ఘటాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4గంటలకు జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవంను వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7గంటలకు ధ్వజ అవరోహణ కార్యక్రమంతో ఉత్సవాలు పరిసమాప్తి అయినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు.

నిజరూప దర్శనానికి పోటెత్తిన మహిళలు..

జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనానికి మహిళలు కలశాలతో వచ్చి జోగులాంబ బాల బ్రహ్మేశ్వరుల ప్రతిమలకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితతిరుపతయ్య, ఎమ్మెల్యే విజయుడు, బీజేపీ నాయకురాలు బంగారు శృతి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన యాత్రికులకు క్యూలైన్లు, చలువ పందిళ్లను, తాగునీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన కార్యక్రమాలను ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తదితర దేవదాయ శాఖ అధికారులు పర్యవేక్షించారు.

మందకృష్ణను కలిసిన.. ఎమ్మార్పీఎస్ నాయకులు

గట్టు : హైదరాబాద్ లోని అంబర్ పేట లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య మందకృష్ణ మాదిగ వారి నివాసంలో కర్ణాటక దండోరా రాష్ట్ర అధ్యక్షుడు బీ.నర్సప్ప ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు, బల్గెర ఏసన్నలు మర్యాదపూర్వకంగా కలిశారు.



రేపటి సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శుక్రవారం జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీ. ఆంజనేయులు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కార్తీక్ కోరారు. జోగులాంబ గద్వాల సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు , కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ఈ దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులకు భూస్వాములకు దేశ సంపదను దోచి పెట్టేందుకు పాల్పడుతుందని ఆరోపించారు. బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతాంగ, కార్మిక వర్గ సమస్యల పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని, వ్యవసాయ రంగం మొత్తం సంక్షోభంలో కూరుకుపోయేటట్టు చేశారని విమర్శించారు. మరోపక్క "దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుదారులు, దోపిడీదారులకు కట్టబెడుతున్నారని వాపోయారు. మహిళల పై దాడులు , హత్యలు , అత్యా చారాలు నానాటికి పెరిగిపోతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు , పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపుతున్నట్లు పేర్కొన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు, భారత రాజ్యాంగ లౌకిక పరిరక్షణకు ఫిబ్రవరి 16న చేపట్టనున్న సమ్మెలో జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు, రైతులు , వ్యవసాయ కూలీలు , కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వెహికల్ చట్టంలో మార్పులు తీసుకురావాలి ..

మోటార్ వెహికల్ చట్టం 2019లో సమూల మార్పులు తీసుకొచ్చి కార్మికులకు భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బుధవారం పట్టణంలోని రవాణారంగ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం. వీ యాక్ట్ 2019 చట్టంతో చిన్న చిన్న పొరపాట్లకు వేల రూపాయలను జరిమానా వసూలు చేస్తూ డ్రైవర్లకు జైలు శిక్షలకు గురి చేసే ఈ చట్టం వెంటనే మార్పులు చేయాలనీ, డ్రైవర్ కం ఓనర్లుగా ఉన్నవారు పర్మిట్ ఇవ్వడం ఫైనాన్స్ 15 సంవత్సరాలు దాటిన వాహనాల స్క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం పెంపుదల టోల్ ఛార్జీల పెంపు వంటివి ఈ చట్టం ద్వారా అమలు చేయడంతో కార్మికులు ఇబ్బందుల పాలతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎం వీ యాక్ట్ 2019 సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా ఉండాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటోలో ప్రయాణించే వారి సంఖ్య తగ్గిందని , దీంతో ఆటో డ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు గీత నేత బీడీ కార్మికులకు ఇస్తున్న తరహాలో నెలకు రూ.4500 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేసే ఎం వీ యాక్ట్ 2019 సవరణ చట్టాన్ని రద్దు చేసి రవాణా రంగా కార్మికులకు కనీస భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రామాంజనేయులు, గజేంద్ర , వెంకటేష్ , డోజర్ , ఆటో కార్మికులు పాల్గొన్నారు.



ఇటిక్యాల : కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల సంయుక్త కిసాన్ మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు పిలుపునిచ్చారు. బుధవారం ఎర్రవల్లి , ఇటిక్యాల మండలాలలో వివిధ రంగాల కార్మికులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేసి సమ్మెలో పాల్గొనాలని ప్రచారం చేశారు. ఉపాధి హామీని 200 రోజులకు పని దినాలను పెంచి రూ.600ల కూలి ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించు కునేందుకు కార్మిక వర్గ హక్కులను కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు, రైతులు , వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బీచుపల్లి, తిరుపతి, తిమ్మప్ప, నరసింహ, జగన్ రామకృష్ణ, నాగేష్, అనోక్ పాల్గొన్నారు.

ఉండవల్లి : 16న గ్రామీణ బందు సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి కోరారు.10 సంవత్సరాల నుంచి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల జీవన విధానం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ఫలితంగానే దేశ భవిష్యత్ న్యాయం చేకూరు తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లి దేవదాసు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం మేల్కొని విత్తన చట్టను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్షాలు ఒత్తిడీతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే ఉన్న ప్రభుత్వ నీరుగారిచే ప్రయత్నం చేస్తుందని బడ్జెట్లో సక్రమంగా నిధులు కేటాయించకుండా తగ్గిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు నష్టాలు సంభవించే అవకాశం ఉన్నందున. సమ్మె ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.





ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన పీడీఎస్‌యూ నాయకులు



గట్టు : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సలీం పాషా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ , బీసీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు హాస్టలను సందర్శించకపోవడంతో హాస్టల్ వార్డెన్లు వస్తున్నారా లేదా చూసుకోకుండా ఎస్సీ , బీసీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఆసియా ఖండంలోనేఅత్యంత వెనుకబడిన ప్రాంతం గట్టు మండలం ఇక్కడి హాస్టల్ వార్డెన్‌గా నిధులు నిర్వహిస్తున్న వార్డెన్ చుట్టం చూపుగా నెలకు రెండు సార్లు గ్యాస్ కోసం కూరగాయల కోసం మాత్రమే నెలలు రెండు సార్లు హాస్టల్లో రావడం పోవడం జరుగుతుందని అన్నారు. చెత్త,చెదారంతో నిండిన నీళ్లను వంటకు వినియోగిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వంట ఏజెన్సీ వారు నెల రోజులకు ఒకసారి కూడా శుభ్రం చేయడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం భోజనం కూడా పెట్టడం లేదని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్లో నైట్ వాచ్మెన్ లేకపోవడంతో విద్యార్థులకు ఎప్పుడు ఏమవుతుందని , హాస్టల్ విద్యార్థులకు ఏమైనా అయితే విద్యార్థులే హాస్పిటల్‌కి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందన్నారు. రెండు లేదా మూడు రోజుల కోసారి హాస్టల్‌ను ఊడుస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో ఫ్యాన్లు పోయినా పట్టించుకోని పరిస్థితి లేదని, కరెంటు బోర్డులు పోయిన మైనర్ రిపేరు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వార్డెన్ హాస్టల్ ముందుభాగం లైట్లు లేకుండా చీకటిమయంగా మారడంతో హాస్టల్‌లో పాములు కనిపిస్తున్నాయని హాస్టల్‌లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ నిద్ర పోతున్న పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలీంపాషా, తిప్పన్న పాల్గొన్నారు.

జేఈఈలో మెరిసిన పేదింటి కుసుమం



గట్టు : మండల కేంద్రానికి చెందిన చాకలి నరసింహులు, జయమ్మ కుమారుడు ప్రాణేష్ జేఈఈ2024 ఫలితాలలో ఉత్తమ పర్సనటైల్ (98.82) సాధించాడు. గౌలిదొడ్డి గురుకుల సోసైటీలో చదువుతున్న ప్రాణేష్.. ఇంజినీర్ గా స్థిరపడడం లక్ష్యం అని తెలిపారు. ఉత్తమ ఫలితం సాధించిన సందర్భంగా.. తల్లితండ్రులు, అధ్యాపకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు . ఉన్నత చదువులు సాధించి ఎదగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల నియోజకవర్గం గద్వాల, ధరూర్, కె.టి దొడ్డి , గట్టు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. గృహ ప్రవేశం, ఎంగేజ్మెంట్ వేడుకలలో హాజరైన ఎమ్మెల్యే అనంతరం గువ్వలదిన్నె గ్రామంలో నూతన దేవాలయంలో అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెంటనే ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్ రావు, బజారి, అమరేష్, వెంకటేష్ గౌడ్ , ఆయ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆమె స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, గట్టు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బజారి తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవులపై అక్రమ దాడి అప్రజాస్వామికం



గట్టు : జన్వాడ క్రైస్తవులపై అక్రమ దాడి అప్రజాస్వామికం అని ,ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టను బీఎస్పీ సీనియర్ నాయకులు బండారి రాజు ఖండించారు. బుధవారం మండలం కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ జన్వాడ క్రైస్తవులపై, చర్చిపై జరిగిన దాడికి నిరసనగా, చలో జన్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని, ఈ అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటివని, లౌకిక భారతదేశంలో మతపరమైనటువంటి ఘర్షణలకు తావిస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రీయ స్వయంసేవక్ దల్ (ఆర్ఎస్ఎస్) ల వైఖరిని తీవ్రంగా నిరసిస్తున్నమని అన్నారు. వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర మొత్తం నిరసనలు చేపట్టి కాంగ్రెస్ బీజేపీల చీకటి ఒప్పందాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి కూలీలకు రూ. 600లు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : ఉపాధిహామీ పథకంకు రెండులక్షల కోట్లు నిధులు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఉద్మల్ గిద్ద గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధిహామీ పథకం కూలీలతో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.600 రు.చెల్లించాలని, సంవత్సరంలో 200 పనిదినాలు కల్పించాలని అన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, అయోడిన్ వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించాలని అన్నారు. 5వారాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను చెల్లించాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో కొంత ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2 లక్షల 50 వేలకోట్ల రూపాయలు కేటాయించాలనిడిమాండ్ చేశారు.ఫిబ్రవరి 16న కార్మిక కర్షక దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందులో ఉపాధి కూలీలందరు ఒక్కరోజు మండల కేంద్రంలో జరిగే నిరసనలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, కాశప్ప, గోపాల్, డివైఎఫ్ఐ జిల్లానాయకులు హన్మంతు ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, కూలీలు పాల్గొన్నారు.



18న కోస్గికి ముఖ్యమంత్రి రాక

- అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతం

కోస్గి : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కోడంగల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గ ఏర్పాటు చేసే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న కోస్గికి రానున్నారని, పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కోస్గి పట్టణం లో నారాయణపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ యోగేష్ గౌతం , రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటనపై స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫౌండేషన్,లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్, మినీ ఫంక్షన్ హాల్ ల లో ప్రోగ్రాం ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్, బారికెట్ల ఏర్పాటు,ఫౌండేషన్,స్టాల్స్, ఎగ్జిబిషన్, స్టేజి, వివిఐపి, ఫుడ్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. భారీ బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సర్వేనెంబర్ 1737లో 16 ఎకరాల 34 గుంటల స్థలాన్ని ఇంజినీరింగ్ కళాశాల భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీ. రాములు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీఎన్ స్వామి, ఈఈ వేముల నాయక్, డీఈ బాబురావు, తహసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణకు షీ టీమ్ : ఏఎస్ఐ శ్రీదేవి

నవ తెలంగాణ - ఊట్కూర్



మహిళల రక్షణ కోసం షీ టీం పనిచేస్తుందని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు . మక్తల్ పట్టణంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల పాఠశాల లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ తదితర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బండారోత్సవం



మరికల్ : మరికల్ గ్రామంలో బుధవారం ఉమ్మడి గోత్రాల, ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండారు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లంబడి రాములు, లంబాడి తిరుపతయ్య మాట్లాడుతూ 05 సంవత్సరాలకు ఒకసారి వస్తున్న తాతల నుంచి పసుపు బండారు తో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారికి మేక,పోతుతో నైవేద్యం సమర్పించి, పసుపు బండారు తలపై చల్లుకొని కొత్త బట్టలు కట్టుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్నామన్నారు. తమ వృత్తి గొర్రెల కాయడం, వ్యవసాయం, వ్యాపార, పనులు చల్లంగా చూడాలని , ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. కుటుంబ సభ్యులు, కురువ కులస్తులు, ఆయురారోగ్యంతో జీవించాలని ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని , కురువలు ఎల్లమ్మ బం డారు ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్ర మానికి కే గోవర్ధన్, మాదాసి రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్ , మాదాసి కురువ రాచాల భీమ రాజు, మాదాసి కురువ బండారి మల్లేష్ , గోడు లక్ష్మయ్య, దండు సాయప్ప, జె మల్లయ్య, దండు పెద్ద నరసప్ప, గౌడ్ బొంబా యి హనుమంతు ,దండు ఎల్లప్ప , మాదాసి కురువ చిత్తనూరు ఆశప్ప,మాదారి కురువ ఉమ్మడి గోత్రాల యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాదాసి కురువలు, ఆడపడుచులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ బండారోత్సవం ఘనంగా నిర్వహించారు.

క్రిష్ణా ఎంపీడీఓగా ఏ. జానయ్య



క్రిష్టా : క్రిష్టా ఎంపీడీవోగా ఏ జానయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీఓ యశోదమ్మ బదిలీ పై మహబూబ్ నగర్ కు వెళ్లడంతో సూర్యపేట నుంచి బదిలీ పై క్రిష్టా మండల పరిషత్ అధికారిగా ఏ జానయ్య బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి మండల స్థానిక ప్రజా ప్రతినిదులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పూలమాల, శాలువాతో సన్మానించారు.

వివాహిత మహిళ ఆత్మహత్య

నర్వ : వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం నర్వ మండలంలోని రాయికోడు గ్రామంలో చోటు చేసుకుంది. నర్వ ఎస్ఐ కురుమయ్య తెలి పిన వివరాల ప్రకారం.. చిన్న చింతకుంట మండలం పల్లమర్రి గ్రామానికి చెందిన కందుకూరి భాగ్యమ్మ కు గత 12 సంవత్సరాల క్రితం రాయికోడు గ్రామానికి చెందిన కందుకూరి హనుమంతు తో వివాహం జరిగిందని పేర్కొన్నారు . వీరికి ముగ్గురు కూతుర్లు ఉన్నారని, గత కొన్ని సంవత్సరాలుగా సంసారం సాఫీగానే చేసిన తర్వాత ఈ మధ్య కాలంలో భర్త వేధింపులు, అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్యను వేధించేవాడని కుటుంబీకులు తెలిపారని, గతంలో కుటుంబ సభ్యులకు సర్ది చెప్పి సంసారానికి పంపించారనీ, అయినా భర్తలో ఎలాంటి మార్పు రాలేదనీ, అదేవిధంగా వేధింపులు చేయగా అట్టి వేధింపులు భరించ లేక బుధవారం ఉదయం 9:30 గంటలకు భర్త గొడవపడగా భాగ్యమ్మ తన ఇంటిలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకోగా వెంటనే చుట్టూ ప్రక్కల వారు తలుపులు బద్దలు కొట్టి దించి చూడగా అప్పటికే చనిపోనదనీ చెప్పినట్లు ఆమె తమ్ముడు మంద శ్రీనివాసులు తెలిపారు. ఆమె తమ్ముడి ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలో త్వరలో తరగతులు ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశి ంచారు. బుధవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థుల కొరకు ప్రారంభించే తరగతుల గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో మెడికల్ కళాశాల విద్యార్థులు తరగతులు ఈ అకాడమిక్ ఇయర్ లో ప్రారంభం కానున్నాయని అందుకు హాస్పిటల్లో అన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై నిర్బంధం ఆపాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకుల డిమాండ్

ఊట్కూర్ : ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై నిర్బంధాన్ని ఆపాలని, రైతు డిమాండ్లను నెరవేర్చాలని, రైతు పోరాటాన్ని అణిచివేసే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతులకు మద్దతుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ సెంటర్ లో రైతు కూలీల ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీలరైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.బాబు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనక రాయుడు మాస్ లైన్ పార్టీడివిజన్ నాయకులు చిన్న బాలు . కనక రాయుడు మాట్లాడుతూ గత 14 నెలల నుంచి రైతాంగం తమ డిమాండ్లు నెరవేర్చాలని ఎమ్మెస్ పి చట్టం చేయాలని, రైతుల అప్పులు రద్దు చేయాలని, లెక్కింపు సంఘటనపై విచారణ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి రైతులు నిరసన వ్యక్తం చేసేందుకు వెళుతున్న వారిపై ఢిల్లీ హరిహద్దుల్లో బారికేట్లను సిమెంట్ దిబ్బలను అడ్డగించి రైతులను ఢిల్లీ వెళ్లకుండా నిలువరించారని ఆరోపించారు. వెళుతున్న రైతాంగం పై తియర్గ్యస్, ప్రయోగించి నిర్బంధాన్ని, ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం ఆందోళన సమయంలో డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ కార్మిక సంఘాలు సమ్మెకు పూనుకున్నాయన్నారు. ఫిబ్రవరి 16నా జరిగే సార్వత్రిక సమ్మెను బంద్ ను విజయవంతం చేయాలని రైతాంగానికి కార్మికులకు పిలుపునిచ్చారు. రైతు డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కురుమూర్తి కిష్టప్ప కృష్ణయ్య అంజప్ప బాలు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించండి : ఏఐపీకేఎస్



నారాయణపేట టౌన్ : కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి వెళుతున్న రైతాంగం పై నిర్బంధ ఆంక్షలు144 సెక్షన్ విధించి, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్ల తో కాల్పులు చేయడానికి నిరసిస్తూ.. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్), అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ల ఆధ్వర్యంలో బుధవారం సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ గ్రామ కార్యదర్శి ఎదిరింటి నరసింహ అధ్యక్షతన కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో దహనం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా కార్యదర్శి బి.యాదగిరి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకురాలు మాజీ సర్పంచ్ జయ లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గతంలో కరోన సమయంలో తీసుకువచ్చిన కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లుల వల్ల కార్పొరేట్లకు లాభం చేకూరి దేశ రైతాంగానికి గుదిబండగా మారుతుందని, రైతాంగం దివాలా తీస్తుందని, దేశంలో ఉన్న అన్ని రైతు సంఘాలు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది రైతులతో ఆందోళన చేసి, పై చట్టాలను రద్దుచేసి రైతాంగం పండించిన ఉత్పత్తులపై మద్దతు ధరలు ప్రకటించి గ్యారెంటీ చట్టం చేయాలని 14 నెలలు కరోన కష్టకాలంలో ఎండ ,వాన, చలి లెక్కచేయకుండా జీరో డిగ్రీ చలిలో లక్షలాదిమంది ఆందోళన చేస్తే కేంద్రప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతు సంఘ ప్రతినిధులతో చర్చలు జరిపారన్నారు. నాడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేస్తామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు గ్యారంటీ చట్టం చేస్తామని, ఉద్యమ సమయంలో పెట్టిన కేసులను ఎత్తివేస్తామని, మరణించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని, రాతపూర్వకంగా హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ హామీలను కాలగర్భంలో కలుపుతు మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావడం ప్రయత్నం చేస్తుందని, మళ్లీ అవే చట్టాలను అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. దేశ రైతు సంఘాలు ఫిబ్రవరి 13న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపుని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పంజాబ్ ,హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ ,రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు సంబంధించిన వేలాదిమంది రైతాంగం, వేలాది ట్రాక్టర్లలో, ట్రక్కులు ద్వారా ఆరు నెలలకు సరిపడ బత్యాన్ని వెంట తీసుకుని వెళుతుంటే, దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలని, రైతే రాజు అని చెబుతూ రైతు నడ్డి విరుస్తున్నారన్నారు. రాష్ట్రాల సరిహద్దులలో విదేశీ విద్రోహ శక్తులపై ఎలాగైతే పోరాటం చేస్తుందో ఆ రకంగా రహదారులను కాంక్రీట్ దిమ్మెలతో, ఇనుప చువ్వాలతో అడ్డగిస్తూ దేశం రక్షణకు ఉపయోగించే వందలాది కంపెనీ బలగాలను దించి రైతులపై లాఠీచార్జి, టియర్ గ్యాస్, భాష్పా వాయువులని ప్రయోగిస్తూ ఢిల్లీని అష్టదిగ్బంధనం చేయడం దుర్మార్గమైన చర్య అని, దీన్ని దేశ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపు నిచ్చారు. చర్చల సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని, లేనియెడల దేశవ్యాప్తంగా ఢిల్లీ తరహా ఉద్యమాలు ఉధృతం అవుతాయని, వీటిలో దేశ రైతాంగం ప్రజలు భాగాస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ. రాములు, ఎం. హనుమంతు, ఇస్మాయిల్, గొర్రెల సొసైటీ అధ్యక్షులు ఎల్. వెంకటయ్య, ఎం. వెంకటయ్య, రామచందర్, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలి : ఏఐపీకేఎంఎస్



ఊట్కూర్ : ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి, పని రోజులను 200 కుటుంబాలను రోజుకు రూ.800 రూపాయలు కూలి ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న అన్ని వేతనాలు చెల్లించాలని, జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం , ఉపాధ్యక్షులు ఎల్క్యాటి చెన్నప్ప డిమాండ్ చేశారు. ఊట్కూరులో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు,కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్షేత్ర సహాయకులు అందరికీ కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎఫ్ఏ లను (క్షేత్ర సహాయకులు) సర్వీస్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 2016 నుంచి నేటి వరకు చాలీచాలని వేతనంతో గిట్టుబాటు కావడం లేదని వేతనాలు సవరించి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి స్కీం ప్రైవేట్ ఇతర వర్గాలను తొలగించుటకు పూనుకుందని , వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారసుల ఆధారంగా రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద రైతు లందరికీ ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ ఇవ్వాలని, ధరల పెరుగుదల ఆహార వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలని అన్నారు. పెట్రోల్ , డీజిల్ , కిరోసిన్, వంటగ్యాసులపై కేంద్ర ఎక్సైజ్ కం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముందు గా ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని వినతిపత్రం అందజేశారు. ఈనెల 16న జరిగే సమ్మె ను విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు బాలస్వామి , అంజనేయులు , ఎస్ బాలప్ప , గురుశాంత్ గౌడ్ , ఎం నరసింహ .ఆంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



క్రిష్టా : ఇటుక బట్టి నిర్వహిస్తున్న యజమాని పై చర్యలు తీసుకోవాలని గుడెబల్లూరు గ్రామ రైతులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినంతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని గుడెబల్లూరు గ్రామ శివారులోని 203 సర్వే నెంబర్ లో రాయచూర్ మహదేవ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇటుక బట్టి వల్ల వచ్చే బూడిదే, కాలుష్యం వల్ల చుట్టూ పక్కల ఉన్న పొలాల 10 సంవత్సరం నుంచి పంటలు వేసిన పండకుండ చాలా నష్ట పోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. పంటల పై బట్టి ద్వారా వచ్చే దుమ్ము పేర్కొని పోవడంతో పంట పెరగక దిగుబడి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పండిన పంట తక్కువ ధరలకే మార్కెట్టులో అమ్ముడు పోతుందని తమ ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు, వెంటనే ఇటుక బట్టి నిర్వాహకులు పై చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చౌటోళ్ల అమరేష్, బుడ్డమొల రాములు, సురేష్, కర్రెప్ప, బాలు తదితరులు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపన

ఊట్కూర్; మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి బొడ్రాయి పోతురాజు నాగుల ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమానికి వేరే ప్రాంతంలోని గ్రామస్తులు మల్లెపల్లి గ్రామానికి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామ పెద్దలు, గ్రామయువకులు, ప్రజలు పాల్గొన్నారు.



లిటిల్ స్టార్స్ హైస్కూల్లో .. వసంత పంచమి వేడుకలు



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో వసంత పంచమి ని పురస్కరించుకొని బుధవారం సరస్వతి దేవి చిత్ర పటానికి పాఠశాల కరస్పాండెంట్ పీ. ఉమా మనోహర్ గౌడ్, పాఠశాల చైర్మన్ వి. కిరీటి గౌడ్ పూలమాలలు వేసి పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షర అభ్యాసం చేయించారు. 10వ తరగతి విద్యార్థులకు రివిజన్ టెస్ట్ - 1లో టాప్ - 10 ర్యాంకర్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు విద్యతో పాటు వినయం, విధేయత, పెద్దలను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలని అన్నారు. వసంత పంచమి సందర్భంగా చిన్న పిల్లలకు మొదటగా శ్రీ అక్షరం లేదా ఓంకారం తో అక్షరాభ్యాసం చేయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బిజ్వార్‌లో శివమహా పడిపూజ



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామ శివ స్వాముల ఆధ్వర్యంలో గామ భక్తుల సహకారంతో శ్రీశ్రీశ్రీ పరమేశ్వర స్వామి సన్నిధిలో శ్రీశైల శెట్టి ప్రభు గురుస్వామి చే శ్రీ సోమనాథ జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.గణపతి పూజ,హెూమం,గంగనీరు శోభాయాత్ర, శివలింగాల మహా పడిపూజ,హారతి,అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములు గ్రామ,రాష్ట్ర,దేశ ప్రపంచ ప్రజలు,అన్ని ప్రాణులు సుఖ సంతోషాలతో జీవించాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు వివిధ గ్రామాల శివ స్వాములు,గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శక్తి పీఠంలో వసంత పంచమి వేడుకలు



నారాయణపేటటౌన్ : వసంత పంచమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సంత్ మఠ మూల మహా సంస్థానం శక్తి పీఠం ఆధ్వర్యంలో సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం శక్తి పీఠం లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడానికి చిన్నారులతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులందరు తరలిరావడం బాసర శక్తి పీఠం లా తలపించింది. సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో బాగంగా బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ ప్రముఖ కృష్ణ యజుర్వేద పండితులచే సాముహిక సంకల్పం కలశ పూజ మహా గణపతి పూజ సరస్వతి ఆవాహనం సరస్వతి పూజ అక్షరాభ్యాస కార్యక్రమాని విశేషంగా వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రీయంగా నిర్వహించారు. దాదాపు 100 మంది చిన్నారులు అక్షరాభ్యాసం లో పాల్గొన్నారు. అందరికీ శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ స్వామి శాంతనంద పురోహిత్ తమ స్వహస్తాలచే అక్షరాభ్యాసాన్ని చిన్నారులకు జరిపించారు. అక్షరాభ్యాసం అనంతరం మహా మంగళ హారతి , మహా నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తదులందరికీ శక్తి పీఠం లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ నడిమింటి మురళీధర్, యాదగిరి , నారాయణ రెడ్డి , శక్తి పీఠం సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, నర్సిరెడ్డి తదితరుల తో పాటు శక్తి పీఠం మహిళా సేవ సమితి సభ్యులు, శక్తి పీఠం శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొన్నారు.